అడల్ట్స్ ఓన్లీ కథ

# ఫ్యామిలీ-ప్లానింగ్

గోపీకృష్ణ పుట్టగంటి

పెళ్లి పందిరి దేదీప్యమానంగా మెరిసిపోతోంది. అతిథులతో పెళ్లి మండపం కిటకిటలాడుతోంది.

పెళ్లికూతురు అలంకరణలో నీరజ దేవకన్యని తలపింపచేస్తోంది. పక్కన కూర్చున్న తేజ, ఒకసారి చూసిన వారు మరొకసారి చూసేలా ఉన్నాడు.

అతిథులంతా ఆమెని చూడాలో అతన్ని చూడాలో అర్థంకాక తడపడుతున్నారు.

పురోహితుడు జీలకర్ర, బెల్లం కలిపి ఒకరి తల మీద ఒకరి చేత పెట్టించి మధ్యలో తెర తీయించేశాడు.

మొదటిసారిగా పెళ్లికూతురు అలంకరణలో నీరజని చూసి అంత అందం తన సొంతమైనందుకు ఉబ్బిపోతున్న ఛాతిని కంట్రోల్‌లో పెట్టుకోవడానికి సతమతమవుతున్నాడు తేజ.

ఇక్కడిదాకా కథని లాక్కు రావటానికి తను పడిన శ్రమ, చేసిన ప్రయత్నాలు ఒకసారి రివైండ్ చేసుకున్నాడు తేజ.

★ ★ ★

తొమ్మిది నెలల క్రితం-

హైటెక్ సిటీలోని ఒక ఐ.టి.కంపెనీకి చెందిన కార్పొరేట్ ఆఫీసు.

ప్రతీరోజూ ఉదయం రష్ మధ్య లిఫ్ట్‌లోకి దూరటం కంటే, సిటీలో సిటీబస్ ఎక్కటం చాలా ఈజీ.

అందుకే తేజ మెట్ల మీదగానే వెళ్తాడు. ఒకటి, రెండు అంతస్తుల వరకూ తనలానే కొందరు ఎక్కే వారున్నా, తనెక్కవలసిన అయిదవ అంతస్తు చేరేటప్పటికి సామాన్యంగా ఎవరూ తోడుండరు.

ఆ రోజు మాత్రం తన కంటె ముందు, తనంత చురుగ్గా మెట్లు ఎక్కుతున్న ఒక అమ్మాయిని గమనించాడు. జనరల్‌గా బేచిలర్ చూపులు ప్రసరించే ప్లేస్‌లన్నీ కవర్ చేస్తూ, బిజినెస్ సూట్‌లో ఉందేమో ఎత్తు, పల్లాలు ఏమీ తెలియటం లేదు.

కనీసం ముందు నుంచి అయితే మొహమయినా చూడవచ్చు అనుకుంటుండగానే ఆ అమ్మాయి డోర్ తీసుకుని, ఆఫీస్‌లోకి ఎంటరవ్వటం, ఆ ప్రక్రియలో ఒకసారి వెనక్కి తిరగడం జరిగిపోయింది.

అప్పుడే తొలిసారి చూశాడు నీరజని.

డోర్ పక్కన నిలబడ్డ సెక్యూరిటీగార్డు ఆ రోజెంటో తన యూనిఫాంలో కాక, పౌరాణిక సిన్మాల్లో దేవతల డ్రెస్‌లో ఉన్నాడు. హఠాత్తుగా పక్కకి ఒంగి, ఒక చెరకుగడని తీసి, విల్లులా వంచి, పూల బాణంతో ఫెడీమని కొట్టాడు తేజని.

రెండు రోజుల తర్వాత కూడా తగ్గని వణకూ, వంట్లో వేడి, మలేరియా కాదనీ, లవ్ ఎట్ ఫస్ట్ సైటనీ కన్ఫర్మ్ చేశాడు ఫ్రెండ్ వర్మ.

★ ★ ★


కచ్చితంగా ఉదయం అయిదు గంటలకి, ప్రతీ రోజూలానే ట్రాక్ సూట్‌లో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ గేట్‌లోంచి బయటకొచ్చింది నీరజ. అక్కడి నుండి జాగింగ్ ట్రాక్ ఉన్న పార్క్ ఒక కిలోమీటరు దూరంలో ఉంది. ఆరు గంటలకి ఒక రౌండ్ కంప్లీట్ చేసి వెనక్కి రావటం కూడా జరిగిపోతుంది రోజూ!

ఆ రోజు మాత్రం వెనక్కి వచ్చేటప్పుడు ఒక వ్యక్తి తనని దాటి ముందుకెళ్లటం గమనించింది.

తనకంటే అరడుగు ఎత్తుండి, పెద్ద పెద్ద అంగలు వేస్తూ తనని దాటి వెళ్లిన వ్యక్తిని అంతమందిలోనూ గమనించటానికి కారణం అతను వేసుకున్న టీ షర్ట్. దాని మీద ప్రింట్ చేసి ఉన్న తమ కంపెనీ పేరు.

ఆ రోజు నుంచి అనాలోచితంగానే అతన్ని గమనించసాగింది నీరజ. వారం రోజుల తర్వాత ఒక రోజు, జాగింగ్ చేస్తూనే పలుకరించాడు తేజ.

ఆ రోజు నీరజ హాస్టల్‌కి పావుగంట లేటుగా వచ్చింది.



ఆ సాయంత్రం తేజ తన ఫ్రెండ్ వర్మకి నాలుగు వేలు పెట్టి పార్టీ ఇచ్చాడు. ప్లాన్ వర్కవుటవుతున్నందుకు.

★ ★ ★

ఆఫీసు కాంటీను హడావుడిగా ఉంది.

నీరజ ఫ్రెండ్స్‌తో కలిసి లంచ్ చేస్తోంది.

ఇంతలో అటుగా వెళ్తున్న తేజ, ఆమెని గమనించి - ''హాయ్.. నీరజా. మే ఐ సిట్ హియర్!'' అంటూ, తను కూడా వారితో జాయిన్ అయ్యాడు.

పెండింగ్ ప్రాజెక్ట్ నుంచి పాత పాకీజా సినిమా దాకా కబుర్లు చెప్పాడు. గంట తర్వాత గమనిస్తే వారిద్దరూ తప్ప కాంటీన్‌లో మరెవరూ లేరు.

''ఎనీ హౌ... అసలు చెప్పదలుచుకున్న విషయం మర్చిపోయాను. ఈ శనివారం నేను నా ఫ్రెండ్స్ అందరికీ ట్రీట్ ఇస్తున్నాను. మీరు కూడా జాయిన్ అవ్వగలరా?'' అడిగాడు తేజ.

''ట్రీటా... దేనికి?''

''నాటె బిగ్ థింగ్... మై బర్త్‌డే''

''ఓ ... తప్పకుండా వస్తాను''

''అన్నట్లు, మీ సెల్ నెంబరు ఇవ్వగలరా.. ఎప్పుడన్నా కాంటాక్ట్ చెయ్యాలంటే ఉంటుంది''

★ ★ ★

నీరజ సెల్ మోగింది. ఎవరిదో కొత్త నెంబరు అనుకుంటూ ''హలో'' అంది.

''హాయ్! నేను తేజాని. ఈ సాటర్‌డే మహేష్ బాబు కొత్త సినిమాకి రెండు టికెట్లు దొరికాయ్! మీరు కంపెనీ ఇవ్వగలరా?''

''మళ్లీ ట్రీట్ ఇస్తున్నారా? ఈసారి దేని కోసం?''

''పోయినసారి పిలవగానే వచ్చారుగా! అందుకని థాంక్స్ గివింగ్ ట్రీట్ అనుకోండి. ఓన్లీ ఫర్ యూ''

పదివేల సెల్‌ఫోన్ బిల్ వచ్చిం తర్వాత 'ఐ లవ్ యూ' చెప్పాడు తేజ.

మరో ఐదు వేల బిల్లు అయ్యేంతవరకూ ఆలోచించి 'ఓకే' చెప్పింది నీరజ.

ఇరుపక్షాల పెద్దల్లోనూ విలన్లెవరూ లేకపోవటం చేత వెంటనే ఎంగేజ్‌మెంట్ జరిపించేసి పెళ్లి ముహూర్తం పెట్టించేశారు.

కానీ తేజ కోరిన కోరికే పెద్దలెవరికీ మింగుడు పడలేదు. పెద్దరికాలు నిలబెట్టుకోవటానికి సరి అయిన మార్గం పిల్లల మాట వినటమేనని తెలుసుకున్న విజ్ఞులు కాబట్టి. దానిక్కావాల్సిన ఏర్పాట్లు కూడా చేశారు.

★ ★ ★

ఫ్లాష్ బాక్ లోంచి బయటపడ్డాడు తేజ.

పెళ్లి కార్యక్రమం దాదాపు పూర్తికావొచ్చింది. మాంగల్య ధారణ పూర్తి అయి తలంబ్రాల కార్యక్రమం కొనసాగుతోంది. అతిథులంతా నెమ్మదిగా భోజనాలకి కదులుతున్నారు.

తన ఫస్ట్ నైట్ అందరిలాగా ఇరుకు గదుల్లోనో, స్టార్ హోటళ్ల కృత్రిమత్వం మధ్యో కాకుండా వెరైటీగా జరుపుకోవాలని కోరిక తేజకి. తన కోరికని నీరజకి చెప్పి ఒప్పించేందుకు చాలా సమయం పట్టింది. మిగిలిన వారిని ఒప్పించటం పెద్ద విషయం కాలేదు. తనలో తాను నవ్వుకున్నాడు తేజ. తను ఏదన్నా ఒక ప్రాజెక్ట్ ప్లాన్ చేస్తే దానికి ఫెయిల్యూర్ అంటూ లేదు. ఇది కూడా అంతే! ప్రతి ఈవెంచువాలిటీని ఊహించి, దానికి తగిన ప్లాన్ చేశాడు. ఇక ఇంప్లిమెంటేషన్ మాత్రమే మిగిలింది.

★ ★ ★

గోదావరి నవవధువులాగా సిగ్గుగా, మత్తుగా పారుతోంది. పైకి తేలిన ఇసుక దిబ్బల్ని వయ్యారంగా తప్పించుకుంటూ తిరిగిన మెలికలు, బిందె భారంతో వంపు తిరిగిన స్త్రీ నడుముని తలపింపజేస్తున్నాయి. ఇంత అందానికి దిష్టి తగులుతుందేమో అన్నట్లు పొగ మంచు తెరలాగా అల్లుకుపోతోంది.

సన్నటి అలలు ఒక పక్క, ఇసుక



## రేటు తగ్గుతుందా?

తెలుగులో కోటి రూపాయలు డిమాండ్ చేసిన హీరోయిన్‌గా పాపులర్ అయిన ఇలియానా ఇక తన రెమ్యునరేషన్‌ని కాస్త తగ్గించుకోక తప్పదేమో అంటున్నారు సినీ పండితులు. ఎందుకంటే ఆమె నటించిన తాజా చిత్రాలు జల్సా, భలే దొంగలు ఆమెని కోటి రూపాయల క్రేజీ స్టార్‌గా అంత గట్టి ప్రూవ్ చేయలేకపోయాయి అనేది వారి వాదన. జల్సా విజయం సాధించినా, భలే దొంగలు పర్వాలేదనిపించుకున్నా కూడా ఇలియానా కెరీర్‌కి అంతగా ఒరిగేదేమీ లేదని అంటున్నారు. మరీ ఇలియానా మేడమ్ ఏమాలోచిస్తుందో చూడాలి!

దిబ్బ మీద రాటకి బిగించిన మోకులు ఒక పక్క లాగుతుంటే లయబద్ధంగా ఊగుతోంది గూడు పడవ.

పడవ అంచు మీద కూర్చుని తేజ భుజం మీద తల ఆన్చి ఉంది నీరజ. ఆమె భుజం మీద చెయ్యి వేసి వెన్నెల్లోకి చూస్తున్నాడు తేజ.




పడవ మొత్తం పూలతో అలంకరించారు గూటి కప్పుతో సహా! లోపల పరుపులు వేసి దుప్పటి కనపడకుండా పూలని పరిచారు.

''నిజంగా తొలిరాత్రి ఇంత బాగా జరుపుకోవచ్చని నేను ఊహించను కూడా లేదు'' అంది నీరజ తన్మయంగా.

తన వంక చూస్తున్న నీరజని, ఆమె నుండి వస్తున్న పరిమళాన్ని, ఆమె అదురుతున్న పెదవుల్ని చూస్తూ ఇక ఆగలేకపోయాడు తేజ.

ఆమె పెదవుల్ని తన పెదవుల్తో బంధించాడు. చల్లగా వీస్తున్న గాలి ఒక్కసారి వేడి సెగలాగ అనిపించింది నీరజకి. నాలుగు పెదవులూ ఆర్తిగా పెనవేసుకుని పెనుగులాడసాగాయి. నీరజ తన్మయత్వానికి భంగం కలిగిస్తూ ''అబ్బా'' అంటూ వైదొలిగాడు తేజ.



''ఏమయింది?'' ఆశ్చర్యంగా అడిగింది నీరజ.

''నీ ముక్కుపుడక'' అని అది గీరిన తన బుగ్గని చూపించాడు.

''అది అక్కడ ఉండి కాపలా కాస్తోంది, పెదవుల మీద దాడిని తిప్పికొట్టటానికే''

''అవునా? అయితే ఈ రాత్రి అదో నేనో తేలిపోవాలి'' అని లేచి నీరజని ఎత్తుకుని లోపలకి తీసుకువెళ్లి తన దాడి కొనసాగించాడు.

పోరాడి ఓడిన ముక్కుపుడక, ఇక అక్కడ ఉంటే సిగ్గుచేటని జారిపోయింది. శంఖంలాంటి మెడని రక్షించబోయి చెవి దుద్దులూ, వక్షాన్ని రక్షించలేక కంఠాభరణాలూ, నడుముని కాపాడలేని వడ్డాణం అదే దారి ననుసరించాయి.

కవచకుండలాలు కోల్పోయిన కర్ణుడిని ఓడిస్తున్న పార్థుడిలా ఆచ్ఛాదనలన్నీ కోల్పోయిన నీరజని నెమ్మది నెమ్మదిగా ఆక్రమించుకున్నాడు తేజ.

★ ★ ★

రాజమండ్రి రైల్వేస్టేషన్.

''అత్తగారింట్లో మూడు నిద్రలైనా చెయ్యకుండా ఈ ప్రయాణమేమిటో, నాకేం బాగోలేదయ్యా'' అంటున్నాడు తేజ మామగారు.

నూతన దంపతుల్ని సాగనంపటానికి వచ్చిన దాదాపు పాతిక మంది బంధువుల మాటలు కలగాపులగమయి, ఎవరికీ ఏమీ అర్థం కావడం లేదు.

పరుగెత్తుకుంటూ వచ్చిన వర్మ ''అన్ని ఏర్పాట్లూ నువ్వనుకున్నట్లే చేశానురా! నేను పక్క కూపేలో ఉంటాను. ఏ ప్రాబ్లం రాకుండా నేను చూసుకుంటాను'' అన్నాడు.

దూరంగా ట్రైన్ వస్తూ కనిపించింది. ఒక్కసారిగా బంధువులందరిలో హడావుడి ఎక్కువయింది. తలా ఒక జాగ్రత్త చెబుతూ, దంపతుల్ని ట్రైన్ ఫస్ట్‌క్లాస్ ఏసీ కూపేలోకి ఎక్కించారు.

మరో పది నిమిషాలలో సర్దుకుని కూర్చున్నాడు కూపేలో. డోర్ లోపలి నుండి లాక్ చేశాడు తేజ.

''సో వాట్ నెక్స్ట్'' లైటార్పి వేస్తూ అంది నీరజ.

చేతలతో చూపించాడు తేజ. మొదటి రాత్రి అడ్డుకున్న నగలు, ఇపుడు ముందే తప్పుకున్నాయి ఆమె సిగ్గులాగా! కాకపోతే ఈసారి ప్రాబ్లం చుడీదార్ నుంచి వచ్చింది. నువు చెప్పేందంతా వినటానికి చీరలాగా నేను వెనుకటి తరం దాన్ని కాదని ఎదురు తిరిగింది. తను ఆక్రమించుకున్న సామ్రాజ్యాన్ని అంత తేలిగ్గా ఇంకొకరికి అప్పగించనని అడ్డగించింది. చివరికి తన వారే కుట్ర చెయ్యటంతో ఓడిపోయి మూలకెళ్లి పడింది.

★ ★ ★

మరుసటి రోజు ఉదయాన్నే సికింద్రాబాద్ స్టేషన్లో గోలకి మెలకువ వచ్చి ఇద్దరూ ట్రైన్ దిగేటప్పటికి వర్మ కూడా కిందకి దిగి ఎదురుచూస్తున్నాడు.

''నాలుగు గంటలలో ఫ్లైట్ బయలుదేరుతుంది'' చెప్పాడు వర్మ.

''మనకి జస్ట్ ఫ్రెష్ అప్ అయ్యే టైమ్ ఉందంటే''

''దెన్ లెటజ్ గో''

అందరూ హోటల్లో ఫ్రెష్

## ముదురుతున్న ప్రేమ!

**దీపికా పదుకొనే-రణబీర్ కపూర్‌ల ప్రేమాయణం ముదిరి పాకాన పడుతున్నట్లే వుందంటున్నారు బాలీవుడ్ జనాలు. ఇద్దరూ తరచూ చెట్టాపట్టాలేసుకుని నలుగురి దృష్టిలోకీ రావడమే కాదు, కొన్ని కొన్ని ఇంటి ఫంక్షన్‌లకు కూడా హాజరవుతున్నారుట. ఇటీవల గోవాలో రణబీర్ బంధువులింట్లో పెళ్లికి దీపికను కూడా తనతోపాటు తీసుకెళ్లాట్ట రణబీర్. చూద్దాం ఈ ప్రేమాయణం ఎంతకాలమో!**

అయి ఎయిర్‌పోర్టు చేరుకునేటప్పటికి ఆల్రెడీ చెక్ ఇన్ స్టార్టయింది.

''ఓకే తేజా! వెళ్లొస్తాను నీరజా! హేవ్ ఎ నైస్ ట్రిప్'' అంటూ సెలవు తీసుకున్నాడు వర్మ.

''మనం సింగపూర్‌లో ఫ్లైట్ మారాలి. అక్కడి నుండి మొదలవుతుంది మన ఫైనల్ డెస్టినేషన్'' చెప్పాడు తేజ.

★ ★ ★

సింగపూర్ నుండి సిడ్నీ వెళ్లే ఎ-380లో ఒక సూట్ బుక్ చేశాడు తేజ. ఎ-380 విమానయాన చరిత్రలో లేటెస్ట్ సెన్సేషన్. సుమారు 850 మంది ప్రయాణం చేసే వీలున్న ప్లేన్ అది. కాకపోతే సింగపూర్ ఎయిర్‌లైన్స్ దానిని లగ్జరీ ప్లేన్‌గా నడపదలుచుకుంది కాబట్టి చాలా వరకూ స్థలాన్ని సూట్స్‌గా మార్చారు. ఇద్దరు మనుషులకి ఎలాట్ చేసే ఆ సూట్, ఫైవ్‌స్టార్ హోటల్ ఫెసిలిటీస్‌తో ఉంటుంది.

ఒకసారి ఆ సూట్‌లోకి వెళ్లగానే దానిని మెచ్చుకోకుండా ఉండలేకపోయారు.

''ఫస్ట్ నువు చెప్పిన ఎమౌంట్ విన్నాక ఎందుకింత వేస్ట్ అనిపించింది. కానీ ఇది చూసాక దిస్ డిజర్వ్స్ ఇట్ అనిపిస్తుంది'' ఏదో లోకంలో ఉన్నట్లు ఫీలవుతూ అంది నీరజ.

''మనం పెట్టిన ఖర్చు, మనకు మిగిలే అనుభవంతో పోలిస్తే చాలా తక్కువ''

డోర్ లోపల నుండి వేసి వచ్చిన తేజ ''అయినా ఇదేంటోయ్. పెళ్లయి రెండు రోజులు కాలేదు! అపుడే ఫాన్సీ డ్రెస్‌లు మానేసి పాంటూ షర్ట్‌ల్లోకి దిగిపోయావు?'' అన్నాడు.

''ఇవయితే విప్పుకోవటానికి వీలుగా ఉంటుందని''

ఆమెని గట్టిగా హత్తుకుని తన దాడి మొదలుపెట్టాడు తేజ.

షర్ట్‌కున్న ఆరు బటన్స్ ఊడడానికి రెండు నిమిషాలు పట్టింది. ఆ తరువాతే వచ్చింది సమస్యంతా. రెండు రోజుల అనుభవమే ఉన్న వైణికుడతను. ఎంత ప్రయత్నించినా టైట్ ఫిట్ జీన్స్ లొంగి రావటం లేదు. ఇక లాభం లేదని చేతులెత్తేశాడు ఓటమిని అంగీకరిస్తూ.

''లాభం లేదు! నా వల్ల కాదు! నువ్వే తియ్యాలి!''

''అది కూడా తియ్యలేని వాడివి, నీకేం అధికారముంది నా మీద ఆధిపత్యం చెలాయించటానికి?'' చిలిపిగా అడిగింది నీరజ.

''అయితే ఈ రోజు ఆధిపత్యం నీకే! నీదే ఇష్టారాజ్యం''

ఆమె ఉత్తుంగ తరంగమయింది. అతను తలవంచిన శిల అయ్యాడు. ఇద్దరి సమాగమం శృంగార సాగర మథనమయింది.

★ ★ ★

ఒక సంవత్సరం తరువాత-

పిల్లాడిని ప్రామ్‌లో పడుకోబెట్టి బయట తిప్పుతున్న తేజ దగ్గరకొచ్చాడు వర్మ.

''అమ్మయ్య! ఇంత ఈజీగా దొరుకుతావనుకోలేదు. నీరజ ఏదీ? మీ ఇద్దరికీ యానివర్సరీ విషెస్ చెప్దామని వచ్చాను''

''లోపల రడీ అవుతోంది'' ముక్తసరిగా అన్నాడు తేజ.

''ఓహో! బయటకి వెళ్తున్నారా? ఈసారి ఏం ప్లాన్ చేశారు? కొండల మీద, నీళ్ల లోపల లాంటి ప్రోగ్రామ్‌లేమన్నా ఉన్నాయా?'' కాస్త క్యూరియాసిటీతో అడిగాడు.



## భర్త కోసం...

**పెళ్లయ్యాక తిరిగి సినిమాల్లోకి వచ్చిన సిమ్రాన్ చుక్కెదురైంది. ఆమె నటించిన సినిమాలన్నీ పరాజయం చవిచూసాయి. అందుకనే టీవీ రంగం వైపు తన దృష్టి మళ్లించింది. పనిలోపనిగా ఇప్పుడు తన భర్త దీపక్‌ని హీరోగా మార్చాలని చూస్తోందిట. భర్త హీరోగా తనే సొంతంగా సినిమాని తీయాలని సిమ్రాన్ ఆలోచిస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఇది తెలుగులోనా తమిళంలోనా అనే వివరాలు త్వరలోనే తెలుస్తాయి.**

''ఇంకొకసారి ప్లానింగ్ అనే మాట నా దగ్గరంటే నరికి పోగులు పెడ్తా. అందరికీ ఎగతాళై పోయింది'' కోపంగా అన్నాడు తేజ.

''ఎగతాళేంటిరా! అంతా అనుకున్నట్లు జరిగింది. ఫ్లాలెస్ ప్లానింగ్, పర్ఫెక్ట్ ఎగ్జిక్యూషన్ అంటూ చెప్పుకున్నావు కదరా!''

''ఒకే ఒక్క లోపం జరిగిందిరా! ఆ ట్రిప్‌లో కాంట్రాసెప్టివ్స్ క్యారీ చెయ్యటం మర్చిపోయాను. ఇప్పుడిదిగో వీడిని క్యారీ చేస్తూ తిరుగుతున్నాను. ఎంతో వెరైటీగా ప్లాన్ చేద్దామనుకున్న ఫస్ట్ ఏనివర్సరీ, వీడి నాపీ ఛేంజింగ్‌ల మధ్య జరిగిపోతోంది. నా ప్లానింగ్ మీద నమ్మకం పోయిందంట, ప్రస్తుతం ప్లానింగంతా నీరజ చూసుకుంటోంది. వీడేడ్చినప్పుడల్లా నాపీ ఛేంజ్ చెయ్యటమే నా డ్యూటీ''

అంతలోనే పిల్లాడు గట్టిగా ఏడవటం మొదలుపెట్టాడు.

☆